క్లుప్తంగా

గంగమ్మ భక్తులకు అంబలి వితరణ


జాతరలో భక్తులకు అంబలి పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర సందర్భంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆలయం వద్ద బుధవారం భక్తులకు అంబలి, టోపీలు, విసన కర్రలు, ఔషధ మొ క్కలు, మూగ జీవులకు నీటి తొట్టెలు వితరణ చేశారు. మట్టా పురుషోత్తంరెడ్డి కుటుంబ సభ్యుల ఔదార్యంతో భక్తులకు టోపీలు, విసన కర్రలు, ఔషధ మొక్కలు అందజేశారు. రోటరీ క్లబ్ జిల్లా డైరెక్టర్, గోవింద ధామం అధ్యక్షుడు హేమచందర్, సభ్యులు రవికుమార్, రాజేష్, మునస్వామి శెట్టి, చలపతి రావు,కరుణ, సుందరం, శేషయ్య పాల్గొన్నారు.

గంగమ్మకు ఏకలవ్య ఫౌండేషన్ సారె



తిరుపతి కల్చరల్: భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పూజలందుకుంటున్న తిరుపతి గ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మ జాతర అంగరంగ వైభవంగా జరుగుతోంది. ఇందులో భాగంగా బుధవారం ఏకలవ్య ఫౌండేషన్ నిర్వాహకుడు ప్రతాప్ స్వామి, రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ అమ్మవారికి సారె సమర్పించారు. ముందుగా తాళ్లపాక పెద్ద గంగమ్మకు పూజలు చేశారు. అనంతరం ఊరేగింపుగా తాతయ్యగుంట గంగమ్మ ఆలయానికి చేరుకుని సమర్పించారు. రంగస్థలి కళాకారులు శ్రీకృష్ణుడు, శివుడు, నారదుడు, లక్ష్మణు డు, ఆంజనేయుడు, మాయల ఫకీర్, సుబ్రమణ్యస్వామి, అర్జునుడు తదితర పౌరాణిక వేషధారణతో సందడి చేశారు. కార్యక్రమంలో కేఎస్.రాజా, టి. సుబ్రమణ్యంరెడ్డి, గంగాధర రాజకుమార్, బ్రహ్మనందరెడ్డి, శ్యాంబోలు హరినాథ్, కోదండపాణి, గంగయ్య, వి.భాస్కర్, భజన కళాకారులు, మహిళలు పాల్గొన్నారు.

పేదలకు అల్పాహారం పంపిణీ



తిరుపతి కల్చరల్: లయన్స్ క్లబ్ తిరుపతి గరుడాద్రి ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి వద్ద సుమారు 490 మందికిపేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మక్కి న భాస్కర్, కార్యదర్శి శంకర్, కోశాధికారి చక్రపాణి,మధు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు బహుజనుల ఆదరణ మరువలేనిది


మాట్లాడుతున్న మల్లారపు మధు

తిరుపతి కల్చరల్ : మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జరిగిన పోలింగ్‌లో జగనన్న సంక్షేమ పాలనకు జిల్లాలోని బడుగు, బలహీనవర్గాల ప్రజలు చూపిన ఆదరణ మరువలేనిదని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి మల్లారపు మధు తెలిపారు. ఆయన బుధవారం ఒక ప్రైవేటు హోటల్‌లో విలేకరులతో మాట్లాడారు. అధిక శాతం ఓటింగ్‌లో భాగస్వాములైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఓటమి భయంతో టీడీపీ నేతలు దాడులకు పాల్పడుతూ ఆందోళనలు సృష్టించడం బాధాకరమని తెలిపారు. పోటీలో గెలుపు, ఓటములు సర్వసాధారణమని, దీన్ని సహించలేని టీడీపీ మూకలు దాడులకు చేపట్టడం సరికాదన్నారు. ఇలాంటి దుశ్చర్యలు మానుకోవాలని హితవుపలికారు. నాగేంద్ర, రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఎంఎంబీజీలో ఉచిత శిక్షణ ప్రారంభం

తిరుపతి ఎడ్యుకేషన్ : తిరుపతిలోని మేక్ మై బేబీ జీనియస్ విద్యాసంస్థ ఆధ్వర్యంలో తెలుగు భాషను తప్పులు లేకుండా సులువుగా చదవడం, పిల్లలకు నేర్పించడం అనే అంశంపై రెండు రోజుల ఉచిత శిక్షణా తరగతులు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ తరగతులకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రైవేటు స్కూల్స్ టీచర్లు, కరస్పాండెంట్లు పాల్గొన్నారు. ఆ విద్యాసంస్థ అధినేత ఎస్.భాస్కరరాజు మాట్లాడుతూ రెండో తరగతి విద్యార్థులతో పదో తరగతి పాఠ్య పుస్తకాలను తప్పులు లేకుండా చదివించడం ఎలా అనే పద్ధతిని భాస్కరరాజు ఎడ్యుకేషనల్ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో రూపకల్పన చేసినట్లు తెలిపారు. దీనిపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈ నెల 17నుంచి జూన్ 10వ తేదీ వరకు మూడు నుంచి పదో తరగతి విద్యార్థులకు తెలుగు భాషలో పట్టుసాధించేలా ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు 88868 00091లో సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

అంగరంగ వైభవం


బైరాగి వేషంలో చిన్నారులు


గంగమ్మకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి


బైరాగి వేషం ధరించిన చిన్నారులు, యువతులు


అమ్మవారిని దర్శించుకుంటున్న స్థానికులు

తిరుపతి గ్రామ దేవత, తిరుమల శ్రీవారి చెల్లెలుగా పేరుపొందిన తాతయ్యగుంట గంగమ్మ జాతర అంగరంగవైభవంగా ప్రారంభమైంది. తొలి రోజు బుధవారం భక్తులు బైరాగి వేషం ధరించి ఆకట్టుకున్నారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ఒళ్లంతా విభూది రాసుకుని నల్లటి బొట్లు పెట్టుకుని, నడుముకు వేపాకు కట్టుకుని, చేత వేపాకు పట్టుకుని నగరంలో తిరుగుతూ చిందులు వేస్తూ బూతులు తిడుతూ, గంగమ్మ పాటలు పాడుతూ సందడి చేశారు. అనంతరం తాతయ్యగుంట గంగమ్మను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు కుటుంబ సమేతంగా ఆలయం వద్ద పొంగళ్లు పెట్టారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఆలయం వద్ద సందడి నెలకొంది. జాతరలో రెండో రోజు గురువారం భక్తులు బండవేషంలో అమ్మవారిని దర్శించుకుంటారు. జాతర సంప్రదాయం ప్రకారం కైకాల వారు బందోళ్ల చిన్నది(స్త్రీ వేషం), చాకలి వారు బందోడు (పురుష వేషం) వేస్తారు. - తిరుపతి కల్చరల్

గంగమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే, మేయర్

తాతయ్యగుంట గంగమ్మ జాతర ప్రారంభం సందర్భంగా టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. మేయర్ డాక్టర్ శిరీష, కార్పొరేటర్లు కుడితి సుబ్రమణ్యం, రామస్వామి వెంకటేశ్వర్లు, కో ఆప్షన్ సభ్యురాలు రుద్రరాజు శ్రీదేవి, నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, దొడ్డారెడ్డి శంకర్‌రెడ్డి, దొడ్డారెడ్డి మునిశేఖర్‌రెడ్డి ఉన్నారు. అలాగే డెప్యూటీ మేయర్, ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయరెడ్డి, కుటుంబ సభ్యులు గంగమ్మను దర్శించుకున్నారు.




వేయికళ్ల దుత్తతో మహిళ




వేయికళ్ల దుత్తలతో ఆలయానికి వచ్చిన చిన్నారులు

ముగిసిన సంస్కార శిక్షణ శిబిరం


తల్లిదండ్రులకు పాద పూజ చేస్తున్న పిల్లలు

తిరుపతి కల్చరల్: విద్యతతో పాటు సంస్కారవంతమైన విలువలతో కూడిన జీవితం ఉత్తమ భవితకు మార్గదర్శకమని, ఆ దశగా తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని పద్మావతి మహిళావర్సిటీ వీసీ భారతి పిలుపునిచ్చారు. రామకృష్ణ ఆశ్రమంలో గత రెండు వారాలుగా బాలిబాలికలకు నిర్వహించిన వేసవి సంస్కార శిక్షణా శిబిరం బుధవారం ముగిసింది. ముగింపు సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ బాలబాలికలకు చిన్నతనంలోనే సంస్కారవంతమైన విషయాలు అవగతం చేయాలన్నారు. సెలవుల్లో విద్యార్థులు యోగ సాధన చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. శరీరం, మనసు ఆరోగ్యంగా ఉండడానికి ఇటువంటి శిక్షణా శిబిరాలు ఉపకరిస్తాయన్నారు. రామకృష్ణ మిషన్ కమిటీ అధ్యక్షుడు ఆచార్య పీవీ.రెడ్డి మాట్లాడుతూ రామకృష్ణ ఆశ్రమం ఆధ్వర్యంలో ఏటా పిల్లలకు వేసవి శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రామకృష్ణ ఆశ్రమం కార్యదర్శి స్వామి సుకృతానంద మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక ఎలక్ట్రానిక్ వస్తువులకు అలవాటు పడకుండా ఇలాంటి శిక్షణా శిబిరాలకు రావడానికి సహకరించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు శిక్షణ పొందిన పిల్లలతో తల్లిదండ్రులకు పాదపూజ చేయించారు. స్వామి సత్యస్థానంద, చైతన్య, జీఎస్.ప్రసాద్ పాల్గొన్నారు.

ఏపీఆర్‌డీసెట్ ఫలితాల్లో ఎస్వీజేసీ ప్రతిభ

తిరుపతి ఎడ్యుకేషన్ : ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఏపీఆర్ డీసెట్ పరీక్షా ఫలితాల్లో తిరుపతిలోని ఎస్వీ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ ఫలితాల్లో బీఎస్సీ(ఎంఎస్‌సీఎస్) విభాగంలో రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకును బి.రాజశేఖర్, 2వ ర్యాంకును యు.పవన్ కుమార్, 7వ ర్యాంకును సి.గౌరీశంకర్, 8వ ర్యాంకును విజయకుమార్ సాధించారు. వీరితో పాటు మరో ఐదుగురు విద్యార్థులు 9, 13, 21, 27వ ర్యాంకులు సాధించారు. అలాగే బీఏ గ్రూప్‌లో ఎల్.గంగాధర్ 2వ ర్యాంకు, వి.లారెన్స్ 7వ ర్యాంకు, బీకామ్ గ్రూప్‌లో జి.హేమంత్‌కుమార్ 21వ ర్యాంకును సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ సి.ప్రకాష్‌బాబు తెలిపారు.

సంస్కృతంపై దృషి సారించాలి

తిరుపతి సిటీ : విద్యార్థులు బాల్య దశ నుంచే సంస్కృతంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సంస్కృత వర్సిటీ వీసీ జీఎస్ఆర్ క్రిష్ణమూర్తి పిలుపునిచ్చారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, సంస్కృత భారతి ఆంధ్రప్రదేశ్ సంయుక్తంగా వర్సిటీలోని చెలికాని అన్నారావు సభా మందిరంలో బుధవారం చిన్నారులకు, బాలబాలికలకు, పెద్దలకు ఉచిత వేసవి సంస్కృత శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ బాల్యం నుంచి పిల్లలకు సంస్కృతంలో చదవడం, రాయడం వంటి విషయాలను ఆట, పాటలతో చక్కగా నేర్పేందుకు వేసవికాలంలో బాలానంద కార్యక్రమం, సంస్కృత సంభాషణ శిబిరం ఉచితంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు చక్కగా సంస్కృత భాషను అభ్యసించాలని సూచించారు. సంస్కృత భారతి ఆంధ్రప్రదేశ్ విశ్రాంత అధ్యక్షులు డాక్టర్ దోర్బల ప్రభాకర శర్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంస్కృతాన్ని సరళంగా, స్పష్టంగా, అధ్యయనం చేసి, భాషలోని విలువలను తెలుసుకుంటే సామాజిక, నైతిక విలువలు అలవడతాయన్నారు. సంస్కృత భాష ఔన్నత్యాన్ని అందరికీ చాటి చెప్పడానికి, చిన్నప్పటి నుంచే సంస్కృతాన్ని బోధించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ రేణు దీక్షిత్, రిజిస్ట్రార్ రమాశ్రీ, ఎస్ఎల్ సీతారామశర్మ, ఎంజీ నందనరావు, కుమార్ బాగే హాజరయ్యారు.

నేటి నుంచి గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలు


సేనాధిపతి ఉత్సవం చేపడుతున్న ఆలయ అధికారులు, అర్చకులు


స్వామి వారి బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ చేపడుతున్న అర్చకులు

- శాస్త్రోక్తంగా అంకురార్పణ
- నేడు ధ్వజారోహణం

తిరుపతి కల్చరల్ : గోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం నుంచి ఈ నెల 24వ తేదీ వరకు అత్యంత వైభవంగా జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో గోవిందరాజస్వామి ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. దేవతా మూర్తుల రూపాలతో కూడిన రంగు రంగుల కటౌట్లు ఆకట్టుకుంటున్నాయి. స్వామివారి బ్రహ్మోత్సవాలకు బుధవారం శాస్త్రోక్తంగా అంకురార్పణ చేశారు. అదేవిధంగా సాయంత్రం 5.30 నుంచి రాత్రి 8 గంటల వరకు పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం , సేనాధిపతి ఉత్సవం చేపట్టారు. అనంతరం అర్చక పండితులు శాస్త్రోక్తంగా అంకురార్పణ చేపట్టారు.


ఆలయ ఆవరణలోని ధ్వజస్తంభానికి పుష్పాలంకరణ దృశ్యం

గురువారం ఉదయం 8.15 నుంచి 8.40 గంటల మధ్య . చేపట్టే ధ్వజారోహణంతో స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి.

ప్రశాంత చంద్రగిరిని రావణకాష్టంగా మార్చారు


- ప్రజాస్వామ్యంలో ఆటవిక సంప్రదాయమా
- ప్రణాళికాబద్ధంగానే టీడీపీ దాడులు
- సర్పంచ్ ఇంటిని తగలబెట్టడం ఎక్కడి సంస్కృతి
- చిత్తూరు నుంచి వేలాదిమంది రౌడీలను తీసుకొచ్చింది మీరు కాదా
- కుటుంబాన్ని రోడ్డుపై పడేసి, వారే తగల బెట్టుకున్నారనడానికి నోరెలా వచ్చింది
- ఇలాంటి సంస్కృతి చంద్రగిరిలో ఎప్పుడూ లేదు
- భగవంతుడి ఇటువంటి పాపాలను చూస్తూ ఊరుకోడు
- పులివర్తి నాని అనుచరుల దాడులపై మహిళల శాపనార్థాలు


టీడీపీ మూకల దాడిలో కాలిబూడదైన ఇంటి లోపలి భాగం


మంటలకు అహుతైన రామిరెడ్డిపల్లి సర్పంచ్ నివాసం

చంద్రగిరి: ప్రజాస్వామ్యంలో ఆటవిక సంప్రదాయానికి నాంది పలికింది మీరు కాదా?.. సాయంత్రం పోలింగ్ ముగిశాక వందలాది మంది పోలింగ్ బూత్ వద్దకు చేరుకుని గ్రామస్తులపై దాడులకు తెగబడింది మీరు కాదా?.. ఆపై సర్పంచ్ ఇంటిని ధ్వంసం చేస్తున్నారని తెలిసి అక్కడకు వస్తే, ముందుగానే ప్లాన్ ప్రకారం ఇళ్లపై రాళ్లు, మారణాయుధాలు ఉంచుకుని గ్రామస్తులపై దాడులకు పూనుకునింది మీరు కాదా?..ప్రశాంతంగా ఉన్న చంద్రగిరిని చిత్తూరు రౌడీయిజంతో రావణకాష్టంగా మార్చి..ఈ రోజు వాళ్లపైనే నిందలు వేసేందుకు నోరెలా వచ్చింది. అంటూ పులివర్తి నానిపై రామిరెడ్డిపల్లి మహిళలు శాపనార్థాలు పెడుతున్నారు. సోమవారం రాత్రి రామిరెడ్డిపల్లితో పాటు సర్పంచ్‌పై చిత్తూరు రౌడీలు దాడికి పాల్పడిన ఘటనను ప్రత్యక్షంగా చూసిన మహిళలు మండిపడుతున్నారు. ముందుస్తు పథకం ప్రకారంమే ఈ అల్లర్లకు పాల్పడినట్లుగా వారు చెబుతున్నారు. ఎన్నికల సమయంలో మధ్యాహ్నం నుంచి టీడీపీ ఏజెంట్లు, పోలింగ్ బయట ఉన్న చిత్తూరు రౌడీలు వైఎస్సార్‌సీపీ శ్రేణులపై రెచ్చగొడుతూ వస్తున్నారని ప్రత్యక్షంగా చూసిన మహిళలు చెబుతున్నారు. ఇంత హింసకాండను సృష్టించి, ఏమీ ఎరుగనట్టు మాట్లాడడం చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతోందని అంటున్నారు. చరిత్రలో ఒక గొప్ప పేరు ఉన్న చంద్రగిరిని ఇలా రావణకాష్టంగా మార్చేశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వారికి ఆ భగవంతుడు తప్పకుండా శిక్షిస్తాడంటూ శాపనార్థాలు పెడుతున్నారు.

అన్నదమ్ముల్లా ఉన్న గ్రామాల మధ్య చిచ్చుపెట్టారు



కులాలు, మతాలకు అతీతంగా అందరం కలసి మెలసి అన్నదమ్ముల్లా జీవిస్తున్నాం. అలాంటిది ఇప్పుడు రాజకీయాల లబ్ధి కోసం మా మధ్య చిచ్చుపెట్టారు. మా పంచాయతీలో చిన్న గొడవ జరిగితే చిత్తూరుకు చెందిన వారు వచ్చి విధ్వంసంగా మార్చారు. ఈ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా సర్పంచ్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి, ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించారు. గ్రామస్తులతో కలివిడిగా వెళ్తా అందరిలో ఒక్కడిగా మెలిగే వ్యక్తి. అలాంటిది ఆయన ఇంటిని కాల్చి బూడిద చేయడం అడ్డొచ్చిన వారిని చితకబాదడం చూస్తే భయం వేస్తోంది. ఎటువంటి సమస్య వచ్చినా అందరం చర్చించుకుని పరిష్కరించుకునే వాళ్లం. అలాంటి ఇళ్లను ధ్వంసం చేస్తున్నారని తెలిసి కూచువారిపల్లికి వెళ్తే అప్పటికే ఇళ్లపై నుంచి రాళ్లు విసిరి గాయపరిచి, దాడులకు పూనుకున్నారు. ఇంత ఘోరానికి పాల్పడతారని అనుకోలేదు. దాడిలో పాల్గొన్న వారిలో ఎక్కువ శాతం మంది తమిళంలో మాట్లాడుకున్నారు. మా ప్రాంత వాసులు తమిళం మాట్లాడరు. వాళ్లంతా చిత్తూరు వాళ్లే.

\- మునిరాజ, స్థానికుడు

నా కళ్లెదుటే దాడిచేశారు



పోలింగ్ బూత్ సమీపంలోని నేను నివాసం ఉంటున్నాను. మధ్యాహ్నంపై నుంచి టీడీపీకి చెందిన చిత్తూరుకు చెందిన వారు మా గ్రామంలో గుమికూడుతూ వస్తున్నారు. ఉద్దేశపూర్వకంగా గ్రామస్తులను తరచూ రెచ్చగొడుతూ వచ్చారు. ఎన్నికలు ముగిసిన తర్వాత గ్రామస్తులపై దాడికి పాల్పడి గాయపరిచారు. గ్రామస్తులు లేకుంటే సర్పంచ్‌ను అంతమొందించేవారు. గత 15 సంవత్సరాలుగా రామిరెడ్డిపల్లి పంచాయతీ వైఎస్సార్‌సీపీకి మెజార్టీగా నిలవడాన్ని జీర్ణించుకోలేకే ఇలా దాడులతో గ్రామస్తులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. 15 ఏళ్ల కాలంలో ఎన్నో ఎన్నికలు జరిగినా.. ఇలా ఎప్పుడు జరగలేదు. దాడులు వారే చేసి.. ఈ రోజు వైఎస్సార్‌సీపీ వాళ్లు చేశారంటూ అబద్ధపు మాటలు చెప్పడం దారుణం.

\- కమలమ్మ, స్థానిక మహిళ

నా 75ఏళ్ల జీవితంలో ఎప్పుడూ ఇలా జరగలేదు



నాకు ఇప్పుడు 75 సంవత్సరాల వయస్సు. ఎంతోమంది నాయకులను, ఎన్నికలను చూశాను. ఎన్నికల సమయంలో చిన్నచిన్న గొడవలు మాత్రమే జరిగేవి. ఇంత విధ్వంసం ఈ జీవితానికి చూస్తానని నేను కలలో కూడా అనుకోలేదు. కత్తులు, రాడ్లతో దాడికి పాల్పడడం సినిమాలో తప్ప ప్రత్యక్షంగా చూడలేదు. ఇది చంద్రగిరి వాసుల సంస్కృతి కానేకాదు. గొడవలు జరిగినా మరుసటి రోజే కలసి మెలసి తిరిగే ప్రజల మధ్య వైషమ్యాలను సృష్టించి ఏం సాధించుకుంటారు. మెజార్టీగా ఒకే వర్గం వారు ఉండడంతో ఇంత దారుణం జరిగింది. గ్రామస్తుల వేషంలో చిత్తూరుకు చెందిన వారు ఆ దారుణానికి ఒడిగట్టారు. రాజకీయంగా ప్రత్యర్థిపై గెలవాలనుకోవాలే తప్ప, కేవలం పదవి వ్యామోహంతో ప్రశాంతగా ఉన్న పచ్చటి గ్రామాలను రావణకాష్టంగా మార్చడం సబబు కాదు.

\- చిన్నక్క, స్థానికురాలు

ఇల్లు కాల్చలేదని కాణిపాకంలో ప్రమాణం చేస్తారా?



ఒక కుటుంబానికి నిలువ నీడ కూడా లేకుండా చేసిన వారు ఏం బాగుపడతారు. ఇరు వర్గాల మధ్య గొడవలు జరిగితే ఇళ్లు ఏం చేసింది. ఇంటిని ధ్వంసం చేసి, ఇంట్లోని విలువైన వస్తువులను దోచుకెళ్లడమేంటి? ఇది దొంగలు చేసే పని. చదువుకునే చిన్న పిల్లల విలువైన సర్టిఫికెట్లు, పుస్తకాలు, బట్టలు కూడా లేకుండా చేశారు. కట్టుబట్టలతో వారిని వీధిన పడేశారు. పైగా వాళ్ల పార్టీ వాళ్లే ఇళ్లను కాల్చుకున్నారంటూ అబద్ధపు మాటలు చెప్పడానికి మీకు నోరెలా వచ్చింది.. అలాంటి ఘటనలు ఎక్కడైనా జరిగాయా? వందలాది వాహనాల్లో వచ్చి గ్రామాన్ని దిగ్బంధించి ఘాతుకానికి పాల్పడ్డారు. పోలీసుల సాక్షిగా మీరు వాహనాలను, ఇళ్లను కాల్చలేదని కాణిపాకంలో ప్రమాణం చేస్తారా? ఇప్పుడు ఏమీ ఎరుగనట్లు సమాజాన్ని మోసం చేయాలని చూస్తున్నారు. ఒక ఆడపడు ఉసురు తప్పకుండా తగులుతుంది.

\- మోహన ప్రియ, స్థానికురాలు

క్లుప్తంగా

గంగమ్మ భక్తులకు అంబలి వితరణ



జాతరలో భక్తులకు అంబలి పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర సందర్భంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆలయం వద్ద బుధవారం భక్తులకు అంబలి, టోపీలు, విసన కర్రలు, ఔషధ మొ క్కలు, మూగ జీవులకు నీటి తొట్టిలు వితరణ చేశారు. మట్టా పురుషోత్తంరెడ్డి కుటుంబ సభ్యుల ఔదార్యంతో భక్తులకు టోపీలు, విసన కర్రలు, ఔషధ మొక్కలు అందజేశారు. రోటరీ క్లబ్ జిల్లా డైరెక్టర్, గోవింద ధామం అధ్యక్షుడు హేమచందర్, సభ్యులు రవికుమార్, రాజేష్, మునస్వామి శెట్టి, చలపతి రావు,కరుణ, సుందరం, శేషయ్య పాల్గొన్నారు.

గంగమ్మకు ఏకలవ్య ఫౌండేషన్ సారె



తిరుపతి కల్చరల్: భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పూజలందుకుంటున్న తిరుపతి గ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మ జాతర అంగరంగ వైభవంగా జరుగుతోంది. ఇందులో భాగంగా బుధవారం ఏకలవ్య ఫౌండేషన్ నిర్వాహకుడు ప్రతాప్ స్వామి, రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ అమ్మవారికి సారె సమర్పించారు. ముందుగా తాళ్లపాక పెద్ద గంగమ్మకు పూజలు చేశారు. అనంతరం ఊరేగింపుగా తాతయ్యగుంట గంగమ్మ ఆలయానికి చేరుకుని సమర్పించారు. రంగస్థలి కళాకారులు శ్రీకృష్ణుడు, శివుడు, నారదుడు, లక్ష్మణు డు, ఆంజనేయుడు, మాయల ఫకీర్, సుబ్రమణ్యస్వామి, అర్జునుడు తదితర పౌరాణిక వేషధారణతో సందడి చేశారు. కార్యక్రమంలో కేఎన్.రాజా, టి. సుబ్రమణ్యంరెడ్డి, గంగాధర రాజకుమార్, బ్రహ్మానందరెడ్డి, శ్యాంబోలు హరినాథ్, కోదండపాణి, గంగయ్య, వి.భాస్కర్, భజన కళాకారులు, మహిళలు పాల్గొన్నారు.

పేదలకు అల్పాహారం పంపిణీ



తిరుపతి కల్చరల్: లయన్స్ క్లబ్ తిరుపతి గరుడాద్రి ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి వద్ద సుమారు 490 మందికిపేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మక్కి న భాస్కర్, కార్యదర్శి శంకర్, కోశాధికారి చక్రపాణి,మధు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు బహుజనుల ఆదరణ మరువలేనిది



మాట్లాడుతున్న మల్లారపు మధు

తిరుపతి కల్చరల్ : మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జరిగిన పోలింగ్‌లో జగనన్న సంక్షేమ పాలనకు జిల్లాలోని బడుగు, బలహీనవర్గాల ప్రజలు చూపిన ఆదరణ మరువలేనిదని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి మల్లారపు మధు తెలిపారు. ఆయన బుధవారం ఒక ప్రైవేటు హోటల్‌లో విలేకరులతో మాట్లాడారు. అధిక శాతం ఓటింగ్‌లో భాగస్వాములైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఓటమి భయంతో టీడీపీ నేతలు దాడులకు పాల్పడుతూ ఆందోళనలు సృష్టించడం బాధాకరమని తెలిపారు. పోటీలో గెలుపు, ఓటములు సర్వసాధారణమని, దీన్ని సహించలేని టీటీడీ మూకలు దాడులకు చేపట్టడం సరికాదన్నారు. ఇలాంటి దుశ్చర్యలు మానుకోవాలని హితవుపలికారు. నాగేంద్ర, రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా మహా భారత ఉత్సవాలు



గొల్లపల్లెలో ప్రత్యేక పూజలు అందుకున్న ఉత్సవ విగ్రహాలు

భాకరాపేట : యడమవారిపల్లెలో 73వ మహా భారత ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం ఉదయం ద్రౌపదీ సమేత ధర్మరాజులు స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి నాటకాలలో భాగంగా శ్రీకృష్ణ లీలలు నాటకానికి గొల్లెపల్లె గ్రామస్తులు ఉభయదారులుగా వ్యవహరించారు. సాయంత్రం మహా భారత ప్రాంగణం నుంచి వచ్చిన ఉత్సవ విగ్రహాలకు గ్రామంలో ప్రతి ఇంటా ప్రత్యేక పూజలు చేశారు. గ్రామం నుంచి తిరిగి ఉత్సవ విగ్రహాలను మంగళ వాయిద్యాల నడుమ పాదయాత్రగా యడమవారిపల్లె మహా భారత ప్రాంగణానికి తీసుకొచ్చారు. భారీ టపాకాయలు కాల్చుతూ యువత భక్తిని చాటుకున్నారు.

- ప్రజాస్వామ్యంలో ఆటవిక సంప్రదాయమా
- ప్రణాళికాబద్ధంగానే టీడీపీ దాడులు
- సర్పంచ్ ఇంటిని తగలబెట్టడం ఎక్కడి సంస్కృతి
- చిత్తూరు నుంచి వేలాదిమంది రౌడీలను తీసుకొచ్చింది మీరు కాదా
- కుటుంబాన్ని రోడ్డుపై పడేసి, వారే తగలబెట్టుకున్నారనడానికి నోరెలా వచ్చింది
- ఇలాంటి సంస్కృతి చంద్రగిరిలో ఎప్పుడూ లేదు
- భగవంతుడి ఇటువంటి పాపాలను చూస్తూ ఊరుకోడు
- పులివర్తి నాని అనుచరుల దాడులపై మహిళల శాపనార్థాలు

టీడీపీ మూకల దాడిలో కాలిబూడిదైన ఇంటి లోపలి భాగం



మంటలకు ఆహుతైన రామిరెడ్డిపల్లి సర్పంచ్ నివాసం



ప్రశాంత చంద్రగిరిని రావణకాష్టంగా మార్చారు

చంద్రగిరి: ప్రజాస్వామ్యంలో ఆటవిక సంప్రదాయానికి నాంది పలికింది మీరు కాదా?.. సాయంత్రం పోలింగ్ ముగిశాక వందలాది మంది పోలింగ్ బూత్ వద్దకు చేరుకుని గ్రామస్తులపై దాడులకు తెగబడింది మీరు కాదా?.. ఆపై సర్పంచ్ ఇంటిని ధ్వంసం చేస్తున్నారని తెలిసి అక్కడకు వస్తే, ముందుగానే ప్లాన్ ప్రకారం ఇళ్లపై రాళ్లు, మారణాయుధాలు ఉంచుకుని గ్రామస్తులపై దాడులకు పూనుకునింది మీరు కాదా?..ప్రశాంతంగా ఉన్న చంద్రగిరిని చిత్తూరు రౌడీయిజంతో రావణకాష్టంగా మార్చి..ఈ రోజు వాళ్లపైనే నిందలు వేసేందుకు నోరెలా వచ్చింది. అంటూ పులివర్తి నానిపై రామిరెడ్డిపల్లి మహిళలు శాపనార్థాలు పెడుతున్నారు. సోమవారం రాత్రి రామిరెడ్డిపల్లితో పాటు సర్పంచ్‌పై చిత్తూరు రౌడీలు దాడికి పాల్పడిన ఘటనను ప్రత్యక్షంగా చూసిన మహిళలు మండిపడుతున్నారు. ముందస్తు పథకం ప్రకారంమే ఈ అల్లర్లకు పాల్పడినట్లుగా వారు చెబుతున్నారు. ఎన్నికల సమయంలో మధ్యాహ్నం నుంచి టీడీపీ ఏజెంట్లు, పోలింగ్ బయట ఉన్న చిత్తూరు రౌడీలు వైఎస్సార్‌సీపీ శ్రేణులపై రెచ్చగొడుతూ వస్తున్నారని ప్రత్యక్షంగా చూసిన మహిళలు చెబుతున్నారు. ఇంత హింసకాండను సృష్టించి, ఏమీ ఎరుగనట్టు మాట్లాడడం చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతోందని అంటున్నారు. చరిత్రలో ఒక గొప్ప పేరు ఉన్న చంద్రగిరిని ఇలా రావణకాష్టంగా మార్చేశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వారికి ఆ భగవంతుడు తప్పకుండా శిక్షిస్తాడంటూ శాపనార్థాలు పెడుతున్నారు.

నా కళ్లెదుటే దాడిచేశారు



పోలింగ్ బూత్ సమీపంలోని నేను నివాసం ఉంటున్నాను. మధ్యాహ్నంపై నుంచి టీడీపీకి చెందిన చిత్తూరుకు చెందిన వారు మా గ్రామంలో గుమికూడుతూ వస్తున్నారు. ఉద్దేశపూర్వకంగా గ్రామస్తులను తరచూ రెచ్చగొడుతూ వచ్చారు. ఎన్నికలు ముగిసిన తర్వాత గ్రామస్తులపై దాడికి పాల్పడి గాయపరిచారు. గ్రామస్తులు లేకుంటే సర్పంచ్‌ను అంతమొందించేవారు. గత 15 సంవత్సరాలుగా రామిరెడ్డిపల్లి పంచాయతీ వైఎస్సార్‌సీపీకి మెజార్టీగా నిలవడాన్ని జీర్ణించుకోలేకే ఇలా దాడులతో గ్రామస్తులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. 15 ఏళ్ల కాలంలో ఎన్నో ఎన్నికలు జరిగినా.. ఇలా ఎప్పుడు జరగలేదు. దాడులు వారే చేసి.. ఈ రోజు వైఎస్సార్‌సీపీ వాళ్లు చేశారంటూ అబద్ధపు మాటలు చెప్పడం దారుణం.

- కమలమ్మ, స్థానిక మహిళ

నా 75ఏళ్ల జీవితంలో ఎప్పుడూ ఇలా జరగలేదు



నాకు ఇప్పుడు 75 సంవత్సరాల వయస్సు. ఎంతోమంది నాయకులను, ఎన్నికలను చూశాను. ఎన్నికల సమయంలో చిన్నచిన్న గొడవలు మాత్రమే జరిగేవి. ఇంత విధ్వంసం ఈ జీవితానికి చూస్తానని నేను కలలో కూడా అనుకోలేదు. కత్తులు, రాడ్లతో దాడికి పాల్పడడం సినిమాలో తప్ప ప్రత్యక్షంగా చూడలేదు. ఇది చంద్రగిరి వాసుల సంస్కృతి కానేకాదు. గొడవలు జరిగినా మరుసటి రోజే కలసి మెలసి తిరిగే ప్రజల మధ్య వైషమ్యాలను సృష్టించి ఏం సాధించుకుంటారు. మెజార్టీగా ఒకే వర్గం వారు ఉండడంతో ఇంత దారుణం జరిగింది. గ్రామస్తుల వేషంలో చిత్తూరుకు చెందిన వారు ఆ దారుణానికి ఒడిగట్టారు. రాజకీయంగా ప్రత్యర్థిపై గెలవాలనుకోవాలే తప్ప, కేవలం పదవి వ్యామోహంతో ప్రశాంతగా ఉన్న పచ్చటి గ్రామాలను రావణకాష్టంగా మార్చడం సబబు కాదు.

- చిన్నక్క, స్థానికురాలు

ఇల్లు కాల్చలేదని కాణిపాకంలో ప్రమాణం చేస్తారా?



ఒక కుటుంబానికి నిలువ నీడ కూడా లేకుండా చేసిన వారు ఏం బాగుపడతారు. ఇరు వర్గాల మధ్య గొడవలు జరిగితే ఇళ్లు ఏం చేసింది. ఇంటిని ధ్వంసం చేసి, ఇంట్లోని విలువైన వస్తువులను దోచుకెళ్లడమేంటి? ఇది దొంగలు చేసే పని. చదువుకునే చిన్న పిల్లల విలువైన సర్టిఫికెట్లు, పుస్తకాలు, బట్టలు కూడా లేకుండా చేశారు. కట్టుబట్టలతో వారిని వీధిన పడేశారు. పైగా వాళ్ల పార్టీ వాళ్లే ఇళ్లను కాల్చుకున్నారంటూ అబద్ధపు మాటలు చెప్పడానికి మీకు నోరెలా వచ్చింది.. అలాంటి ఘటనలు ఎక్కడైనా జరిగాయా? వందలాది వాహనాల్లో వచ్చి గ్రామాన్ని దిగ్బంధించి ఘాతుకానికి పాల్పడ్డారు. పోలీసుల సాక్షిగా మీరు వాహనాలను, ఇళ్లను కాల్చలేదని కాణిపాకంలో ప్రమాణం చేస్తారా? ఇప్పుడు ఏమీ ఎరుగనట్లు సమాజాన్ని మోసం చేయాలని చూస్తున్నారు. ఒక ఆడపడుచు ఉసురు తప్పకుండా తగులుతుంది.

- మోహన ప్రియ, స్థానికురాలు

అన్నదమ్ముల్లా ఉన్న గ్రామాల మధ్య చిచ్చుపెట్టారు



కులాలు, మతాలకు అతీతంగా అందరం కలసి మెలసి అన్నదమ్ముల్లా జీవిస్తున్నాం. అలాంటిది ఇప్పుడు రాజకీయాల లబ్ధి కోసం మా మధ్య చిచ్చుపెట్టారు. మా పంచాయతీలో చిన్న గొడవ జరిగితే చిత్తూరుకు చెందిన వారు వచ్చి విధ్వంసంగా మార్చారు. ఈ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా సర్పంచ్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి, ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించారు. గ్రామస్తులతో కలివిడిగా వెళ్తూ అందరిలో ఒక్కడిగా మెలిగే వ్యక్తి. అలాంటిది ఆయన ఇంటిని కాల్చి బూడిద చేయడం అడ్డొచ్చిన వారిని చితకబాదడం చూస్తే భయం వేస్తోంది. ఎటువంటి సమస్య వచ్చినా అందరం చర్చించుకుని పరిష్కరించుకునే వాళ్లం. అలాంటి ఇళ్లను ధ్వంసం చేస్తున్నారని తెలిసి కూచువారిపల్లికి వెళ్తే అప్పటికే ఇళ్లపై నుంచి రాళ్లు విసిరి గాయపరిచి, దాడులకు పూనుకున్నారు. ఇంత ఘోరానికి పాల్పడతారని అనుకోలేదు. దాడిలో పాల్గొన్న వారిలో ఎక్కువ శాతం మంది తమిళంలో మాట్లాడుకున్నారు. మా ప్రాంత వాసులు తమిళం మాట్లాడరు. వాళ్లంతా చిత్తూరు వాళ్లే.

- మునిరాజ, స్థానికుడు

ముగిసిన సంస్కార శిక్షణ శిబిరం

తిరుపతి కల్చరల్: విద్యతతో పాటు సంస్కారవంతమైన విలువలతో కూడిన జీవితం ఉత్తమ భవితకు మార్గదర్శకమని, ఆ దిశగా తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని పద్మావతి మహిళావర్సిటీ వీసీ భారతి పిలుపునిచ్చారు. రామకృష్ణ ఆశ్రమంలో గత రెండు వారాలుగా బాలబాలికలకు నిర్వహించిన వేసవి సంస్కార శిక్షణా శిబిరం బుధవారం ముగిసింది. ముగింపు సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ బాలబాలికలకు చిన్నతనంలోనే సంస్కారవంతమైన విషయాలు అవగతం చేయాలన్నారు. సెలవుల్లో విద్యార్థులు యోగ సాధన చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. శరీరం, మనసు ఆరోగ్యంగా ఉండడానికి ఇటువంటి శిక్షణా శిబిరాలు ఉపకరిస్తాయన్నారు. రామకృష్ణ మిషన్ కమిటీ అధ్యక్షుడు ఆచార్య పీవీ.రెడ్డి మాట్లాడుతూ రామకృష్ణ ఆశ్రమం ఆధ్వర్యంలో ఏటా పిల్లలకు వేసవి శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రామకృష్ణ ఆశ్రమం కార్యదర్శి స్వామి సుకృతానంద మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక ఎలక్ట్రానిక్ వస్తువులకు అలవాటు పడకుండా ఇలాంటి శిక్షణా శిబిరాలకు రావడానికి సహకరించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు శిక్షణ పొందిన పిల్లలతో తల్లిదండ్రులకు పాదపూజ చేయించారు. స్వామి సత్యస్థానంద, చైతన్య, జీఎస్.ప్రసాద్ పాల్గొన్నారు.



తల్లిదండ్రులకు పాద పూజ చేస్తున్న పిల్లలు

ఏపీఆర్‌డీసెట్ ఫలితాల్లో ఎస్వీజేసీ ప్రతిభ

తిరుపతి ఎడ్యుకేషన్ : ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఏపీఆర్‌డీసెట్ పరీక్షా ఫలితాల్లో తిరుపతిలోని ఎస్వీ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ ఫలితాల్లో బీఎస్సీ(ఎంఎస్‌సీఎస్) విభాగంలో రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకును బి.రాజశేఖర్, 2వ ర్యాంకును యు.పవన్ కుమార్, 7వ ర్యాంకును సి.గౌరీశంకర్, 8వ ర్యాంకును విజయకుమార్ సాధించారు. వీరితో పాటు మరో ఐదుగురు విద్యార్థులు 9, 13, 21, 27వ ర్యాంకులు సాధించారు. అలాగే బీఏ గ్రూప్‌లో ఎల్.గంగాధర్ 2వ ర్యాంకు, వి.లారెన్స్ 7వ ర్యాంకు, బీకామ్ గ్రూప్‌లో జి.హేమంత్‌కుమార్ 21వ ర్యాంకును సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ సి.ప్రకాష్‌బాబు తెలిపారు.

సంస్కృతంపై దృషి సారించాలి

తిరుపతి సిటీ : విద్యార్థులు బాల్య దశ నుంచే సంస్కృతంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సంస్కృత వర్సిటీ వీసీ జీఎస్ఆర్ క్రిష్ణమూర్తి పిలుపునిచ్చారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, సంస్కృత భారతి ఆంధ్రప్రదేశ్ సంయుక్తంగా వర్సిటీలోని చెలికాని అన్నారావు సభా మందిరంలో బుధవారం చిన్నారులకు, బాలబాలికలకు, పెద్దలకు ఉచిత వేసవి సంస్కృత శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ బాల్యం నుంచి పిల్లలకు సంస్కృతంలో చదవడం, రాయడం వంటి విషయాలను ఆట, పాటలతో చక్కగా నేర్పేందుకు వేసవికాలంలో బాలానంద కార్యక్రమం, సంస్కృత సంభాషణ శిబిరం ఉచితంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు చక్కగా సంస్కృత భాషను అభ్యసించాలని సూచించారు. సంస్కృత భారతి ఆంధ్రప్రదేశ్ విశ్రాంత అధ్యక్షులు డాక్టర్ దోర్బల ప్రభాకర శర్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంస్కృతాన్ని సరళంగా, స్పష్టంగా, అధ్యయనం చేసి, భాషలోని విలువలను తెలుసుకుంటే సామాజిక, నైతిక విలువలు అలవడతాయన్నారు. సంస్కృత భాష ఔన్నత్యాన్ని అందరికీ చాటి చెప్పడానికి, చిన్నప్పటి నుంచే సంస్కృతాన్ని బోధించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఎస్వీ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ రేణు దీక్షిత్, రిజిస్ట్రార్ రమాశ్రీ, ఎస్ఎల్ సీతారామశర్మ, ఎంజీ నందనరావు, కుమార్ బాగే హాజరయ్యారు.

నేటి నుంచి గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలు



సేనాధిపతి ఉత్సవం చేపడుతున్న ఆలయ అధికారులు, అర్చకులు



స్వామి వారి బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ చేపడుతున్న అర్చకులు

- శాస్త్రోక్తంగా అంకురార్పణ
- నేడు ధ్వజారోహణం

తిరుపతి కల్చరల్ : గోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం నుంచి ఈ నెల 24వ తేదీ వరకు అత్యంత వైభవంగా జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో గోవిందరాజస్వామి ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. దేవతా మూర్తుల రూపాలతో కూడిన రంగు రంగుల కటౌట్లు ఆకట్టుకుంటున్నాయి. స్వామివారి బ్రహ్మోత్సవాలకు బుధవారం శాస్త్రోక్తంగా అంకురార్పణ చేశారు. అదేవిధంగా సాయంత్రం 5.30 నుంచి రాత్రి 8 గంటల వరకు పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం , సేనాధిపతి ఉత్సవం చేపట్టారు. అనంతరం అర్చక పండితులు శాస్త్రోక్తంగా అంకురార్పణ చేపట్టారు. గురువారం ఉదయం 8.15 నుంచి 8.40 గంటల మధ్య . చేపట్టే ధ్వజారోహణంతో స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి.



ఆలయ ఆవరణలోని ధ్వజస్తంభానికి పుష్పాలంకరణ దృశ్యం



బైరాగి వేషంలో చిన్నారులు



వేయికళ్ల దుత్తతో మహిళ

గంగమ్మకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి





బైరాగి వేషం ధరించిన చిన్నారులు, యువతులు



అమ్మవారిని దర్శించుకుంటున్న స్థానికులు

అంగరంగ వైభవం

తిరుపతి గ్రామ దేవత, తిరుమల శ్రీవారి చెల్లెలుగా పేరుపొందిన తాతయ్యగుంట గంగమ్మ జాతర అంగరంగవైభవంగా ప్రారంభమైంది. తొలి రోజు బుధవారం భక్తులు బైరాగి వేషం ధరించి ఆకట్టుకున్నారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ఒళ్లంతా విభూది రాసుకుని నల్లటి బొట్లు పెట్టుకుని, నడుముకు వేపాకు కట్టుకుని, చేత వేపాకు పట్టుకుని నగరంలో తిరుగుతూ చిందులు వేస్తూ బూతులు తిడుతూ, గంగమ్మ పాటలు పాడుతూ సందడి చేశారు. అనంతరం తాతయ్యగుంట గంగమ్మను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు కుటుంబ సమేతంగా ఆలయం వద్ద పొంగళ్లు పెట్టారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఆలయం వద్ద సందడి నెలకొంది. జాతరలో రెండో రోజు గురువారం భక్తులు బండవేషంలో అమ్మవారిని దర్శించుకుంటారు. జాతర సంప్రదాయం ప్రకారం కైకాల వారు బందోళ్ల చిన్నదిస్త్రీ వేషం), చాకలి వారు బందోడు (పురుష వేషం) వేస్తారు.

- తిరుపతి కల్చరల్

గంగమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే, మేయర్

తాతయ్యగుంట గంగమ్మ జాతర ప్రారంభం సందర్భంగా టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. మేయర్ డాక్టర్ శిరీష, కార్పొరేటర్లు కుడితి సుబ్రమణ్యం, రామస్వామి వెంకటేశ్వర్లు, కో ఆప్షన్ సభ్యురాలు రుద్రరాజు శ్రీదేవి, నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, దొడ్డారెడ్డి శంకర్‌రెడ్డి, దొడ్డారెడ్డి మునిశేఖర్‌రెడ్డి ఉన్నారు. అలాగే డెప్యూటీ మేయర్, ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయరెడ్డి, కుటుంబ సభ్యులు గంగమ్మను దర్శించుకున్నారు.





ఆలయానికి వచ్చిన చిన్నారులు



వేయికళ్ల దుత్తలతో ఆలయానికి వచ్చిన చిన్నారులు

